**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 16.06.2017.**

# ఈవ్‌టీజింగ్ యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా సదస్సు

నూతనముగా కళాశాలలు తరగతులు ప్రారంభం సందర్భంగా, విద్యార్ధులకు ర్యాగింగ్ దాని వల్ల జరిలే అనర్ధాలపై అవగాహన కల్పించేందుకు ఈ రోజు ర్యాగింగ్ భూతాన్న అంతమొందించి ఒక సహృధ్భవ వాతావరణాన్ని కళాశాలలో కల్పించడానికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆ దేశాల మేరకు అన్ని కళాశాలలో అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో భాగంగా విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని శారధా కాలేజ్ నందు విద్యార్ధులకు నార్త్ జోన్ ఎ.సి.పి శ్రీ రమేష్ బాబు గారు, సత్యన్నారాయణపురం ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎమ్.సత్యన్నారాయణ, నున్న ఇన్స్‌పెక్టర్ శ్రీమతి.సహేరా బేగం గారు, ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాలేజీ ఆవరణంలో సి.సి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని విధ్యార్ధులు వాట్సప్, ఫేస్ బుక్ వాడకములగురించి జాగ్రత్తలు మరియు, ఈవ్‌టీజింగ్, యాంటీ ర్యాగింగ్ చేయుట మరియు పాల్పడిన వారిపై చట్టపరమేన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా విధ్యార్ధులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ క్రమంలో విద్యార్ధులకు ఏమైన సమస్యలు వచ్చిన ఎడల డయల్ 100కు గాని, 4Th లయన్ యాప్ ద్వారా గాని, మరియు మహిళారక్షక్‌కు గాని సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా విద్యార్ధులకు అవగాహన కల్పించడం జరిగింది.

---xx---